epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 | సంచిక : 174 | గురువారం, 20 నవంబర్ 2025 | పేజీలు : 04



## ఆరోగ్య జనగామ నా లక్ష్యం

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

2 లో






# ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీర

- మహిళల ఉన్నతి.. తెలంగాణ ప్రగతి
- కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

**జనగామ, మన చౌరాస్తా :**

ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై సచివాలయం నుంచి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులతో.. మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 11,237 స్వయం సహాయక సంఘాలలో 1,36,747 మంది సభ్యులు ఉన్నారని, 1,15,143 మందికి ఇప్పటివరకు ఇందిరమ్మ చీరలు వచ్చాయని తెలిపారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమిస్తా మన్నారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, ఏ పి డి నూరోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.





# వయోవృద్ధులకు అండగా ఉండాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** వయోవృద్ధులకు జిల్లా యంత్రాంగం అండగా ఉండాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచించారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం బుధవారం రుద్రమదేవి ఓల్డ్ హోమ్ సేవ సొసైటీలో వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని మాట్లాడుతూ వయోవృద్ధులకు సమస్యలు ఉంటే మతకు తెలపాలని, జిల్లా యంత్రాంగం వారికి అండగా ఉంటుందన్నారు. వయోవృద్ధుల కోసం ప్రతిష్టమైన సంక్షేమ చట్టం ఉందని.. తల్లిదండ్రులను సరిగా చూసుకోని వారిపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవచ్చన్నారు. వయోవృద్ధులు సంక్షేమ చట్టం ట్రిబనల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని.. అప్పీలేట్ ట్రిబ్యునల్ మా ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనాథ వృద్ధుల కోసం 75 శాతం ప్రభుత్వ ఖర్చుతో జిల్లా సంక్షేమ కార్యాలయం ఆధ్వర్యంలో రుద్రమదేవి ఓల్డ్



ఏజ్ హోమ్ సేవ సొసైటీ నిర్వహిస్తుందని, అతి త్వరలో జనగామలో వయోవృద్ధుల కొరకు డే కేర్ సెంటర్ ను రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల భాగంగా నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతిలు ప్రదానం చేశారు. వృద్ధ ఆశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు, జిల్లా కమిటీ సభ్యులకు సన్మానించారు. సమాజంలో వృద్ధుల గౌరవం వారి శ్రేయస్సు.. సమాజంలో వారి సమానత్వానికి కట్టుబడి ఉంటానని వయవృద్ధులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ ఉంటానని అందరూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.కోదండరాములు, డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ సతీష్, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు కన్న పరశురాములు, హేమలత, క్యాథరిన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ సభ్యులు వెంకట మల్లారెడ్డి, రామస్వామి, రాజయ్య, భిక్షపతి, సీడీపీఓ సత్యవతి, సరస్వతి, సూపర్ వైజర్ స్వాతి, పూర్ణిమ, వాసంత, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రాజు, వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు రాజేహ్వారి, కోమలి, యాసిన్, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది శారద, రేణుక, సంపత్ కుమార్, సాదానందం తదితరులు పాల్గొన్నారు.



# సోమన్నకు అయ్యప్పల పూజలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** నియోజకవర్గ కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని బుధవారం అయ్యప్ప భక్తులు సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మాల ధారణ భక్తులు వేకువజామున పూజలు చేయడంతో ఆలయంలో చారిత్రక శోభ, అయ్యప్ప నామస్మరణలతో దేవస్థానం మారు మోగింది.

# ఎమ్మెల్యే నవీన్‌కు కలిసిన కొమ్మూరి

**జనగామ, మన చౌరాస్తా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ను జనగామ డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. యూసుఫ్ గూడాలోని నవీన్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.





## ఇందిరా గాంధీ సేవలు

# చిరస్మరణీయం

**చేర్యాల, మన చౌరాస్తా :** దివంగత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ చేర్యాల అధ్యక్షులు మంజే మల్లేశం అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని నాగపూరి గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంచి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము రవి, మంజే మల్లేశం మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర పోరాటంలో తండ్రి జవహర్‌లాల్ కలిసి ఇందిరా గాంధీ ఎంతో చురుగ్గా పాల్గొన్నారన్నారు. ప్రధానిగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రూపాయి మూల్యాంకణం, రాజాభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశాభివృద్ధి, సమాజ ప్రగతి సాధ్యపడుతుందన్నారు. భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో, నల్ల పోచమ్మ ఆలయ చైర్మన్ గూడెపు మహేష్,దానంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాదాసు మల్లేశం, కొల్పుల యాదగిరి, చిరుమల్ల శ్రీనివాస్, జీడాల సురేష్, బుచెల్లి నర్సింహులు, దేవనబోయిన కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.







# ఆరోగ్య జనగామ నా లక్ష్యం : ఎమ్మెల్యే పల్లా

**జనగామ, మన చౌరాస్తా :** జనగామను ఆరోగ్య జనగామగా చూడడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ టౌన్, జనగామ రూరల్, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ "జనగామను ఆరోగ్య జనగామగా చూడడమే నా లక్ష్యం" అని అన్నారు."గత రెండు సంవత్సరాలుగా నేను ఇచ్చిన మాట ప్రకారం నా స్వంత నిలమ హాస్పిటల్‌లో నియోజకవర్గ ప్రజలందరికీ ఉచిత వైద్యం అందిస్తున్నాను.రాబోయే మూడు సంవత్సరాలు కూడా ఇదే విధంగా కొనసాగిస్తాను" అని తెలిపారు. "మా హాస్పిటల్‌లో లేని ప్రత్యేక వైద్య సేవల కోసం నిమ్స్ లేదా ఇతర వైద్యులతో సమన్వయం చేసి మంచి చికిత్స అందేలా చూస్తున్నాం" అని చెప్పారు. "అవసరమున్న వారికి ఎల్‌వోసీ కూడా జారీ చేస్తున్నాం" అని పేర్కొన్నారు. డబ్బులు ఖర్చు చేసి చికిత్స చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- పాలకమండలి లేకుండా జాతర నిర్వహణ
- సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి సత్తిరెడ్డి



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కొమురవెల్లి మల్లన్న ఆలయ అభివృద్ధి కుంటుపడిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మల్లన్న ఆలయ అభివృద్ధిని పట్టించుకున్న నాథుడే లేడన్నారు. అభివృద్ధి అంతా తామే చేస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు తేవడంలో విఫలమయ్యారని అన్నారు. కనీసం పాలక మండలి ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టారు. పాలకమండలి లేకపోవడంతో భక్తులకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, అందరూ వ్యక్తిగత లాభాపేక్షతో పని చేస్తున్నారని ఆరోపించారు.జాతర సమయంలో రహదారులు మూసివయడంతో స్థానిక పరిసర ప్రాంతా గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ వారికోసం కాలువ రోడ్డు మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని చెప్పారు. గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన అభివృద్ధి పనులు ఏళ్లు గడుస్తున్న 50 గదుల, క్యూ కాంప్లెక్స్ పనులు ఇప్పటికి అందుబాటులోకి రావడానికి ప్రత్యేక చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఆలయ భూములన్ని అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తాడూరు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, నాయకులు తేలు ఇస్తారీ, బక్కల్లి బాలకిషన్, తాడూరి మల్లేశం. బాలస్వామి, నీల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



## జనావాసాలకు దూరంగా
# వైన్స్ షాపులు ఏర్పాటు చేయాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణ కేంద్రంలోని వైన్స్ షాపులను జనవాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైన్స్ షాపులను జనవాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం పట్టణ కేంద్రంలోని ఎక్సైజ్ సీఐ పి.నర్సింహులు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎక్కువగా ప్రజలు నివసించే ప్రదేశంలో కాకుండా దూరంలో పర్మిషన్ ఇవ్వాలన్నారు. గాంధీ సెంటర్,చుంచనకోట క్రాస్ రోడ్డు వద్ద మహిళలు, విద్యార్థులు నిత్యం రద్దితో కూడుకున్న ప్రదేశాలని అక్కడ వైన్స్,సిట్టింగ్ ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు మీద వాహనాలు జామ్ అయ్యి అటువైపుగా మహిళలు, విద్యార్థులు వెళ్లాలంటే తప్పతాగి డ్రైవింగ్ చేస్తూ మూలమలుపు వద్ద ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. అలాగే ఈ మధ్యన జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఎంకేఎం వైన్స్ షాప్ కాలనీలో ఏర్పాటు చేయడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అలాగే పట్టణంలో ఉన్నటువంటి ఐదు వైన్స్ మరియు రెండు బార్లలో ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తూ అధికారులు వచ్చినప్పుడు మాత్రమే కనీస సౌకర్యాలు చూపిస్తూ మిగతా రోజులలో తన ఇష్టానుసారంగా పనిచేస్తున్నయని. కనీస అవసరాలైన మరుగుదొడ్లు. మూత్రశాలలు. వాహనాలకు పార్కింగ్ లేకుండా రోడ్డు మీదనే వైన్ షాపు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని దీని అరికట్టాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులకే ఉన్నదని ఆయన అన్నారు అలాగే వైన్ షాపులో ఉన్నటువంటి పర్మిట్ రూములలో తినుబండారాలు మొత్తం దుమ్ము ధూళి తోటి నిండిపోయి వాళ్ళు చెప్పే దానికి లోబడి ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని ఇష్టా రీతిలో సిట్టింగ్ యజమానులు ఉన్నారని ఇది సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా వైన్స్ యజమానుల పట్ల ఆప్కారి శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పోలోజు శ్రీహరి,ఇప్ప కాయల శోభ,బోయిని మల్లేశం,ఆముదాల రంజిత్ రెడ్డి, తుప్పతి రాజు, ఎర్రబోస్ అశోక్, కొంగరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతనకు ప్రశాంత్ రెడ్డి పరామర్శ

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిల్లెల దయాకర్ రెడ్డి మామ మృతి చెందగా.. విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన వెంట మండల ఇంచార్జ్ హరిబాబు గౌడ్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్, బచ్చన్నపేట మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, సిదులగుట్ట చైర్మన్ అందాల మల్లారెడ్డి, ఇజ్జగిరి రాములు శ్రీధర్ రెడ్డి, నరేష్, ప్రకాష్, గిద్దల రమేష్, మోహన్, చెరుకూరి శీను తదితరులు పాల్గొన్నారు.





# కొత్తకొండలో రెగ్యులర్ సేవకుడి నియామకం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో ఖాళీగా ఉన్న రెగ్యులర్ పరిచారిక పోస్టు భర్తీ ప్రక్రియను దేవాదాయ ధర్మాదాయ శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు సెలెక్షన్ కమిటీ రాత పరీక్ష, మౌఖిక పరీక్షలను నిర్వహించగా అందులో ఉత్తీర్ణులైన కొండూరి శశాంక్ భరద్వాజ్‌ను పరిచారికగా ఎంపిక చేశారు. కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆమోదంతో, శశాంక్ భరద్వాజ్ ఈ రోజు అధికారికంగా పరిచారికగా పదవిలో చేరారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పి. కిషన్ రావు నూతనంగా నియమితుడైన శశాంక్ భరద్వాజ్‌కు నియామక పత్రాలను అందజేశారు. దేవస్థాన పరిపాలనలో శాసనబద్ధ నియామకాల ప్రక్రియను అనుసరించి పారదర్శకంగా చేపట్టిన ఈ నియామకంతో భక్తులకు మెరుగైన సేవలు అందుతాయని దేవస్థాన అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.


# ఆలయానికి సీలింగ్ ఫ్యాన్లు అందచేత



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమల్లికార్జున స్వామి దేవాలయానికి హనుమకొండ రెడ్డి కాలనీకి చెందిన ధోనికైనా సాయిబాబా-మాధవి దంపతులు 25 సీలింగ్ ఫ్యాన్లు ( సుమారు రూ. 70 వేలు విలువ) బుధవారం పర్యవేక్షకులు నీల శేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్, ముఖ్య ఉప ప్రధాన అర్చకులు సాంబయ్య భక్తులకు స్వామివారి ప్రసాదం, శేష వస్త్రం, చిత్రపటాన్ని అందించారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** భారత్ రత్న, మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జయంతిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీ కుటుంబం లేకుండా దేశానికి స్వాతంత్ర్యం లేదని, నేడు బీజేపీ గాంధీ, నెహ్రూ కుటుంబ చరిత్రపై అపవాదులు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. నేటి యువత కాంగ్రెస్ చరిత్ర, ఇందిరమ్మ త్యాగాలు, నెహ్రూ, గాంధీ కుటుంబాల గురించి తెలుసుకోవాలని అన్నారు.





కార్యక్రమంలో కొమురవెల్లి మండల నాయకులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### భీమదేవరపల్లిలో..

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా:** జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య నేతృత్వంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప, పత్తిపాక కొమురెల్లి, పచ్చునూరి కరుణాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమంటే మూవీ వేడుకల్లో సుమ గానం

ప్రియదర్శి, ఆనంది జంటగా నటించిన చిత్రం 'ప్రేమంటే' . నవనీత్ శ్రీరామ్ తెరకెక్కించారు. రానా దగ్గుబాటి సమర్పణలో పుస్కూర్ రామ్ మోహన్‌రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. సుమ కనకాల కీలక పాత్ర పోషించారు. ఈసినిమా నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో లవ్ ట్రాటర్ పేరుతో వేడుక నిర్వహించారు. ఇందులో సుమ ఈ సినిమా నిర్మాతకు ఒక పాటను అంకితం చేశారు. 'అగ్గిపుల్లలాంటి ఆడపిల్ల నీవు..' అంటూ పాట పాడి సందడి చేశారు.

